**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**ప్రచురణార్థం/ ప్రసారార్థం :** **తేది : 31 అక్టోబర్, 2020.**

అనంతపురం జిల్లా తాడిమర్రి మండలం మరిమేకల పల్లి గ్రామాన్ని బలవంతంగా ఖాళీ చేయించడాన్ని అడ్డుకున్న ప్రజలపై నిర్బంధం విధించడాన్ని, కేసులు పెట్టడాన్ని వారికి అండగా వచ్చిన సిపిఎం, ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

చిత్రావతి రిజర్వాయర్ కింద ముంపు గ్రామాలకు పరిహారం ఇవ్వకుండా 2006 సంవత్సరం నుండి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అరాకొర పరిహారం ఇచ్చి ఖాళీ చేయించారు. మరికొన్ని గ్రామాలకు ఇచ్చిన చెక్కులు కూడా చెల్లకుండా పోయాయి మరిమేకల పల్లి గ్రామస్తులు పదేపదే అధికారులకు మొరపెట్టుకున్నా వినకుండా ఇప్పుడు ఉన్నట్టుండి హఠాత్తుగా కరెంటు తీసేసి నీళ్లు ఆపేసి బలవంతంగా ఖాళీ చేసే పని ప్రారంభించారు. ఇది చట్ట విరుద్ధం. రిజర్వాయరు నీటి లెవల్ పెంచి గ్రామంలోకి నీళ్లు వదిలారు ఇల్లు మునిగిపోయాయి. ప్రజల సమక్షంలో ఆర్‌డిఓ నష్టపరిహారం ఇచ్చిన తర్వాత ఖాళీ చేయిస్తామని హామీ ఇచ్చారు. అయినా దీన్ని ఉల్లంఘించి జెసిబిలు పెట్టి కూల కొట్టించారు. ఈ క్రమంలో జెసిబి రాళ్ల దెబ్బలకు 3 సంవత్సరాల అబ్బాయికి తీవ్రమైన గాయాలు కూడా అయ్యాయి. చట్టవిరుద్ధంగా, దౌర్జన్య పూరితంగా వ్యవహరిస్తున్నారు. బలవంతపు ఇళ్ల కూల్చివేతను అడ్డుకున్న ప్రజలపై దౌర్జన్యం చేసి అనంతపురం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ జిల్లా కమిటీ సభ్యులు నర్సింహులు పోల రామాంజనేయులు పెద్దన్న తదితరులను అరెస్టు చేశారు. కొందరు పోలీసు అధికారులు వీరి పట్ల దురుసుగా ప్రవర్తించారు.

నష్ట పరిహారం ఇవ్వకుండా బలవంతంగా గ్రామాన్ని ఖాళీ చేయించడం చట్టవిరుద్ధం. ఈ చర్యను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని 2013 చట్టం ప్రకారం వారికి న్యాయమైన పరిహారం అందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి. అప్పటిదాకా కరెంటు, నీరు సరఫరా కొనసాగించాలి. ఈ ఘటనకు కారకులైన అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. అరెస్టు చేసిన నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలి.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి